# పౌలు రోమాలోనున్న పరిశుద్ధులకు ఎందుకు వ్రాసెను

## Why Paul Wrote to the Saints in Rome

## పీఠిక

**అంశము :** దేవుని నీతి, సువార్తయందు బయలుపరచబడుచున్నది. రోమా 1:17.

సువార్తయందు విశ్వాసం అనేది పాపము నుండి, మరణం నుండి, దేవుని ఉగ్రత నుండి మరియు ధర్మశాస్త్రము నుండి (మోషే ద్వారా ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన ధర్మశాస్త్రమంతటి నుండి) మానవాళిని రక్షించుటకు దేవుని శక్తియైయున్నది. రోమా 5:12-21 చూడుము. ఈ దేవుని నీతి, దేవుని కుమారుడైన యేసు క్రీస్తు ద్వారా వ్యక్తిగతముగా బయలుపరచబడియున్నది. యేసు తన తండ్రి యొక్క నీతిని జరిగించి యున్నాడు (1 యోహాను 3:7). భూమి మీద ఆయన పని దేవుని చిత్తమును నెరవేర్చుట యైయుండెను (యోహాను 4:34). సమస్త ప్రవర్తనను కొలిచి దానిని బట్టి తీర్పుతీర్చు పద్ధతియే దేవుని నీతియైయున్నది. భక్తిహీనులు మరియు దుష్టులు తమ దుర్నీతిచేత దేవుని నీతి అనే సత్యమును అడ్డగించారు (1:18). దేవుడు తన నీతిపట్ల నమ్మతగిన వానిగా ఉన్నాడు. యేసు భౌతికజీవితమును బలిగా అర్పించు విషయములో కూడ ఆయన నమ్మకత్వము గలవాడై యుండెను. దీనిని బట్టి దేవుడు పాపమును క్షమించుటకును మరియు మానవాళికి తీర్పు తీర్చుటకును తగినవాడై యున్నాడు. కీర్తనల నుండి పౌలు చెప్పిన ఒక ఉదాహరణ కీర్తన 51:4. ఈ సందర్భంలో "నీవు" అంటే **దేవుడు**.

> *నీ మాటలలో నీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లును నీవు వ్యాజ్యెమాడునప్పుడు గెలుచునట్లును అని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడును అబద్ధికుడగునుగాని దేవుడు సత్యవంతుడు కాకతీరడు.* *రోమా 3:4.*

నీతిమంతులు సువార్తయందలి విశ్వాసం చేత జీవిస్తారు (1:17). మనము కలిగిన విశ్వాస పరిమాణమునకు తగినట్లుగా విధేయత కలిగి జీవిస్తాము (1:5; 6:16). మన విధేయత మన విశ్వాసముతో పాటుగా విస్తరించును (2 కొరింథీ. 10:6,15,16). యేసు మనకు బయలుపరచిన దేవుని నీతియందు మనం కలిగిన విశ్వాసమునకు దాసులమైయున్నాము. ఇది పరిశుద్ధతకు త్రోవయైయున్నది. గనుక ఇది శుభవార్త యైయున్నది దయచేసి రోమా 6:17-23 చదవండి. కొండమీది ప్రసంగంలో యేసు చెప్పిన నిత్యజీవమునకు పవిత్రత అనేది ఇరుకైన మార్గము (మత్తయి 7:13,14).

క్రీస్తు మాటలలో ఉన్న సువార్తను అభ్యసించి అర్థం చేసుకొనుటను బట్టి మాత్రమే మనకు విశ్వాసము కలుగును (10:17). సువార్తను వినుట అనేది మానవాళికంతటికి "విశ్వాస ద్వారము"ను తెరవజేయగలుగును (అపొ. కార్య. 14:27). మనకు ఊహ అనేది అనుగ్రహింపబడియుండగా దేవుని వాక్యములో మనం ఏమి వినియున్నామో దాని కొరకు మనము నిరీక్షించగలము. మన సహజమైన దృష్టికి కనబడని దానిని కనిపించేటట్లు ఈ విశ్వాస ద్వారము తెరుస్తుంది (6:19). మన "జీవితమను గది"ని మన విశ్వాసపుదృష్టి వృద్ధి చేస్తుండగా మన అహపు హద్దులలోని స్థలము నెమ్మదిగా ఆత్మీయ రాజ్యము చేత నింప బడుతుంది -అదే నిజమైన వాస్తవికత, పరిపూర్ణ సత్యము (ఎఫెసీ. 1:18). మనము నిరీక్షించిన దానిని మన విశ్వాసము వెల్లడి చేస్తుంది. నిరీక్షింపబడువాటియొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది (హెబ్రీ 11:1). మన సహజమైన దృష్టిచేత (natural eye) మనకు కనబడేది మన ప్రస్తుత వాస్తవం అవుతుంది (2 కొరింథీ. 5:7). మన సహజమైన దృష్టితో మనమేమి చూడగలమో మరియు మన విశ్వాసదృష్టితో మనమేమి చూడగలమో అనేటటువంటి క్రొత్తగా జతచేయబడిన ప్రపంచమును మనం ఆనందించాలంటే, మన అంతరంగ పురుషుని కోసం ఉన్నతమైన లక్ష్యాలను కలిగి యుండాల్సిన అవసరత ఉన్నది. యేసుక్రీస్తు సువార్త యొక్క గురి ఏమిటంటే, "దేవుని నీతి" స్థాయికి తగ్గ ప్రవర్తనను అనుగ్రహించు గుణము యొక్క బలమును అభివృద్ధి పరచుకోవడము మరియు వ్యక్తిత్వము యొక్క శైలిని అభివృద్ధిపరచుకోవడమై యున్నది.

దేవుడు ఆత్మయైయున్నాడు (యోహాను 4:24). యేసు మనకు తండ్రిని కనుపరిచెను (యోహాను 14:9). బైబిలునందు యేసు మాటలలో పలికిన దేవుని యొక్క వివరణను మనం కలిగియున్నాము. దేవుని పరిశుద్ధతను మనం చూడలేము. కాని దేవుని నీతి యందలి యేసు ప్రత్యక్షతలో దేవుని పరిశుద్ధత యొక్క నీతి ప్రవర్తనను మనం చూడగలము. దేవుడు తన శాసనముల పట్ల కలిగిన నమ్మకత్వమును/ విశ్వాస్యతను మనము చూస్తున్నాము, దాని వలననే సిలువపై యేసు మరణమును ఆయన ఇష్టపడెను (1:32; 3:25,26; యోహాను 12:27,28). దేవుడు ఆత్మస్వరూపి యైనప్పటికి, మన విశ్వాసపు దృష్టితో దేవుణ్ని చూడగలము. సాధారణమైన దృష్టి ఏమి చూడలేదో దానిని క్రైస్తవులు చూస్తారు. మనం దేవుని యొక్క అదృశ్య లక్షణములు:

> నిత్యశక్తిని, దేవత్వమును చూస్తాము. రోమా 1:20.

> *తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవజ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావము నందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను.* *2 పేతురు 1:3,4*

1. చారిత్రాత్మక విశ్లేషణ.

పౌలు స్పెయినుకు వెళ్ళే మార్గంలో రోమాను బసచేయునదిగా ఉద్దేశించెను గనుక అతడు రోమాలోనున్న పరిశుద్ధులకు పత్రికను వ్రాసెనని మనం ఒక విధంగా చెప్పగలము (రోమా 15:24). యూరప్ మరియు ఆసియాలోనున్న ఈ అనేక పరిశుద్ధులు రోమాకు వెళ్ళకముందు అతడు వారిని బాగుగా ఎరిగియుండి వారితో పాటు సేవ చేసెను (16: 3-15). బహుశ అతడు వచ్చి తన ప్రయాణములో సహకరించ మని వారిని అడుగునట్లు వారు ముందుగా తెలుసుకొనవలెనని అతడు వ్రాయుటకు ఉద్దేశమైయుండవచ్చు (16:3-15). రోమాలోనున్న క్రీస్తు యొక్క సంఘ సభ్యులతో "విశ్వాసమును పంచుకొనుట" అనే సహవాసం చేత వారిని అన్యోన్యముగా ప్రోత్సాహపరచవలెనని అతడు ఆశ గలిగియున్నాడు (1:11,12; 15:32; 16:16). తన పత్రికలో వారి సంఘ సహవాసములోనికి ఫీబేను అనుకూలంగా స్వీకరించుట కొరకైన విన్నపం చేర్చబడియున్నది (16:1).

రోమాలో ఉన్న క్రైస్తవులు "మంచివారును, సమస్త జ్ఞాన సంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధిచెప్ప సమర్థులునైయున్నారని" పౌలు నమ్మెను (15:14). అతడు అన్నాడు,

> *మీ విధేయత అందరికిని ప్రచురమైనది గనుక మిమ్మును గూర్చి సంతోషించుచున్నాను. మీరు **మేలు** విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండవలెనని కోరుచున్నాను.*
>
> *రోమా 16:19*

కూడా చూడండి. ఈ పత్రిక ఒక ప్రత్యేకమైన సిద్ధాంతము గురించి గాని సంఘ ఆత్మీయ ఎదుగుదల సమస్య గురించి గాని **వ్రాయబడలేదని** మనం గ్రహించ వచ్చు1:8. ఏమైనప్పటికిని, అతడు రెండు అత్యవసరమైన విషయములను ప్రస్తావించెను. యెరూషలేములో తన పరిచర్య పక్షముగా అతనితో పాటు ప్రార్థనలో వారు పోరాడవలెనని అతడు వారినడిగెను. సంఘమునకు యూదా అవిశ్వాసులు ఆ సమయమున ఎల్లప్పుడు ఒక సవాలుగానుండెను. రోమా 15:30,31; 1 థెస్స. 2:14-16 చూడండి. మరొక చెడు ఏమిటంటే ప్రారంభమునుండి క్రైస్తవ సహోదరత్వమును ఇంపైన మాటలవలనను మరియు ఇచ్చకములవలనను వారు ఎరగా చేసిరి (16:17,18). అపొ. కార్య. 8:18,19; 2 కొరింథీ. 2:17; 1 థెస్స. 2:5,6 చూడండి. ఇది మొదటి శతాబ్దములో సంఘము పట్ల సమస్యగా ఉండెను మరియు ఇప్పటికి సమస్యగా ఉన్నది.

"ఇది హేతువు చేసుకొని మీకు జ్ఞాపకము చేయవలెనని యుండి ఎక్కువ ధైర్యము" అని వ్రాయుటకు పౌలు అవసరమని తలంచెను. అతడు "అన్యజనుల నిమిత్తము యేసు క్రీస్తు పరిచారకుడు" (15:16). ఈ సంగతులను పరిశీలించుటను బట్టి రోమాలోనున్న పరిశుద్ధులకు పౌలు వ్రాసిన పత్రిక కొరకైన లోతైన ఉద్దేశమును మరింతగా మనం కనుగొనవచ్చు. ఇది ఒక గొప్ప పత్రిక!

ఈ పత్రికలో "ధైర్యముతో కూడిన అంశముల"ను పరిశీలించుటకు ముందు అన్యులకు పౌలు పరిచర్య మోసికొని వెళ్ళుటకు యేసు చేత అతనికివ్వబడిన ఆజ్ఞను తిరిగి జ్ఞాపకం చేసుకుందాము (అపొ. కార్య. 9:15; రోమా 1:1,5; 11:13; 16:25-27). అయిననూ, సంఘమునకు అన్యజనులు వచ్చుటను గురించి ఆలోచించుటకు ముందు, దేవునితో ఇశ్రాయేలు ప్రజలు కలిగిన సంబంధమును మన మనస్సున ఉంచుకొనవలెను (రోమా 9:1-5). "అన్యజనులకును దేవుడు జీవార్థమైన మారుమనస్సు అనుగ్రహించుటకు" పూర్వం యూదులు శతాబ్దముల తరబడి దేవునితో "మొదటి వారు"గా నుండిన దానిని బట్టి ఆనందించిరి (అపొ. కార్య. 11:18). భౌతిక ఇశ్రాయేలు తోను మరియు ఇతర జనాంగములతోను ఉన్న దేవుని సంబంధములో రాబోయే మార్పు నిమిత్తమై ప్రవచనమును నెరవేర్చుటకు యేసు వచ్చెను (యెషయా 9:1; 11:10; 42:1). "వాగ్దానపు ఇశ్రాయేలు"ను గూర్చిన మర్మమును పరిశుద్ధాత్మ పౌలుకు బయలుపరచెను (రోమా 9:8; ఎఫెసీ. 3:2). "దేవుని యొక్క క్రొత్త ఇశ్రాయేలు" లో సమస్త జనులతో ఉన్న దేవుని క్రొత్త సంబంధము క్రింద చెప్పబడింది. గలతీ. 6:16.

> *ఈ మర్మమేదనగా - అన్యజనులు, సువార్త వలన క్రీస్తుయేసు నందు, యూదులతో పాటు **సమానవారసులును**, ఒక శరీరమందలి **సాటి అవయవములును**, వాగ్దానములో **పాలివారలునై** యున్నారనునదియే.*
>
> *ఎఫెసీ. 3:6.*

మొదటి శతాబ్దములో ఈ క్రొత్త విధానమును అనేక మంది యూదులు తృణీకరించిరి. అయిననూ, పరిమితులలతో కొన్ని వేలమంది ఈ క్రొత్త "ఐక్యపరచు" విధానమును అంగీకరించిరి (అపొ. కార్య. 15:5). అపొ. కార్య. 21:17-25 దయచేసి చదవండి. అన్యులు అనే పదమును పౌలు వాడినప్పుడు యూదులు కలహమాడిరి. ఇది రోమా పత్రిక వ్రాసిన వెంటనే యెరూషలేములో అతడు ఎదుర్కొనిన వాస్తవ పరిస్థితి. నజరేయుడైన యేసు నిజంగా మెస్సీయా అని నమ్మిన యూదుల సాధారణ దృష్టిని మనం అర్థం చేసుకోవాలి. లూకా 5:36-39లో ఉన్న యేసు ఉపమానమును గూర్చి వారికి నమ్మిక లేదు. దేవుని రాజ్యపు నూతనమైన సంపూర్ణ నిర్వాహకత్వమును వారు అంగీకరించుటకు సిద్ధంగా లేకయున్నారు. ప్రపంచవ్యాప్తమైన యేసు పని కొరకు వారు సిద్ధంగా లేరు. గలతీయులకు పౌలు జాగ్రత్తగా వివరించిన దానిని వారు గ్రహించ లేకపోయిరి. గలతీ. 3:17,18 చూడండి.

దేవుడు అబ్రాహాముకిచ్చిన వాగ్దానములను నమ్మిన యూదులు తప్పకుండా మోషే ధర్మశాస్త్రము మరియు సున్నతిని బట్టి సంఘమునకు రావలెను అను ఆలోచనలు వదిలివేయడం సులభముకాదు (అపొ. కార్య. 11:1-3). వారు గ్రహించు నట్లుగా సహాయము చేయుటకు పౌలు ఈ పత్రికలో బాగా కష్టపడెను. యూదులందరికి ఇది సాంప్రదాయపరమైన సమస్యగా ఉండెనని మనము ఖచ్చితంగా చెప్పగలము. పేతురు ఒక అన్యుని యింట ప్రవేశించడానికి ముందు దేవుని

యొద్ద నుండి అతడు ఒక ప్రత్యేకమైన వర్తమానం పొందుకోవలసివచ్చియుండెను (అపొ. కార్య. 10:9-23). తరువాత, పేతురు మరియు బర్నబా వారి యొక్క తొలి సాంప్రదాయమును పాటించుటకు తిరిగి వెనక్కి వెళ్ళిరి (గలతీ 2:11-13).

అక్కడ పరిసయ్యులు యుండిరి. పౌలు రోమాలో ఉన్న పరిశుద్ధులకు పత్రిక వ్రాసిన సమయములో వారి స్వంత ఆలోచనా ప్రణాళిక (agenda) ను కలిగిన యూదులచేత గలతీ సంఘములు చీలిక చేయబడుతూ ఉండెను (గలతీ. 5:7). వారు నమ్మి గ్రహించని యూదులవంటి వర్గము (cast) నకు చెందిన వారు కారు. ఒకప్పుడు పౌలు ఉండియున్నట్లుగా-వారు "హానికరమైన యూదులు". గలతీ. 4:17; 5:7-12; అపొ. కార్య. 9:1 చూడుము.

సంఘములలో పైన చెప్పబడిన యూదుల సందర్భమునకు కొంతమంది క్రొత్తగా వచ్చిన అన్యులైన క్రైస్తవ "అతిశయపరులను" చేర్చిన తరువాత, "యెక్కువ ధైర్యము కలిగి సంక్షేపముగా" అని పౌలు ఎందుకు మాట్లాడెనో మనం తెలుసుకోగలము. 1 కొరింథీ. 1:26-29; 3:1-3; 4:6-8,18 చూడుము. నేటి ప్రపంచము యొక్క దిగజారిన నైతికత్వమునకు ఆనాటి అన్యుల లైంగిక మిశ్రమము సమానంగా ఉండెను. 1 కొరింథీ. 5:1; 6:18; అపొ. కార్య. 15:22 చూడుము. "ఇట్టి విబేధకరమైన సంప్రదాయ లక్షణము లతో ఆయన శరీరమువలె పనిచేయుచున్న సంఘముపై యేసు ఎలా అధికారం కలిగియుంటాడు?" అనే ప్రశ్న పౌలు తన మనస్సులో కలిగియుండవచ్చు. రోమా 12:3-8 చూడుము. "వారి విబేధకరమైన మత విశ్వాసములతో దేవుని కుటుంబముగా ఎలా ఉండగలుగుతారు?" అపొ. కార్య. 14:11-18; హెబ్రీ. 2:11-14 చూడుము. గతంలో ఎవరు సరిగానున్నారు అను దానిని గూర్చి వారు వివాదం లేకుండా ఒకరినొకరు ఎలా స్వీకరిస్తారు?

పౌలు ఈ విబేధాల మీద తన పని ప్రారంభించి అనేకమైన కీర్తనలను ఎత్తి చూపాడు. రోమా 3:9-18 చూడండి. "నీతిమంతుడు లేడు ఒక్కడును లేదు" అని చూపించుటయే ఎవరు నీతిగా ఉన్నారు అను వివాదమును ఆపివేయుటకు త్వరిత మార్గముగా నున్నది. 3:9. యూదా క్రీస్తు సంఘమును గాని, అన్యుజనుల క్రీస్తు సంఘమును గాని మరియు వివిధ వర్గాల సంఘాలను కట్టుట గాని యేసు ఆలోచన కాదు. మత్తయి 16:18; యోహాను 17:20,21; అపొ. కార్య. 4:32; ఎఫెసీ. 3:2-6 చూడండి. అన్నింటి తరువాత, కేవలం దేవుని రాజ్యము ఒక్కటి మాత్రమే ఉండి యున్నది.

పౌలు తన పత్రికలో కొన్నింటిని "ధైర్యము కలిగి వ్రాసిన" (bold points) వ్రాసిన తరువాత యూదులను మరియు అన్యులను గుర్తించుటను గూర్చి అతడు తిరిగి చెప్పుట గమనించతగినది. చూడండి, రోమా 1:5, 6, 13, 14, 16; 2:9, 10, 24, 28; 3:1, 9, 22, 29; 4:9, 11, 17; 7:1; 8:34; 9:24, 30, 31; 10:12; 11:7, 11-13, 25, 32; 13:8; 15:9-12, 16, 18, 27; 16:4.

ఇప్పుడు మనం మన చారిత్రాత్మక విశ్లేషణను ముగించాము. రోమా సామ్రాజ్య మంతటిలో క్రొత్త సంఘములు ఎదుర్కొంటున్న పరిస్థితికి అతడు చెప్పిన దానిని వినుటకు గ్రంథకర్త యొక్క విధానము లేక ధోరణిని అనుసరించెదము. ఇది మన సాహిత్యపరమైన విశ్లేషణగా ఉంటుంది.

**2. గ్రంథకర్త శైలిని అనుసరించుట.**

**ఎ. రోమా 1:1-3:20.**

పౌలు రోమీయులకు వ్రాసిన పత్రిక యొక్క అంశం ఏమిటంటే **"నీతిమంతుడు విశ్వాసమూలమున జీవించును."** ఈ సందేశము చేత పౌలు సంఘములో ఉన్న ఎవరికైనా నేరుగా చెప్పగలుగుతున్నాడు. "వేలెత్తి చూపగోరు" యూదా నుండి వచ్చిన వ్యక్తికైనను సరే లేక అన్యజనము నుండి వచ్చిన వ్యక్తికైనను సరే అతడు నేరుగా చెప్పగలుగు తున్నాడు. రోమా 3:9-18 దయచేసి చదవండి. "నీతిమంతుడు ఒక్కడును లేడు" అనే వాస్తవమును సంఘ సభ్యులంతా అంగీకరించినట్లయితే ప్రేమపూర్వక సంఘ సహవాసము ఆనందించబడుతుంది. ఈ లేఖనములలో పౌలు ఉద్దేశం ఇదే కావచ్చు.

**బి. రోమా 3:21-5:11**

అయినను, దేవుని దృష్టిలో ఒక వ్యక్తి నీతిమంతుడుగా ఉండకపోతే, అతడు లేక ఆమె మన సృష్టికర్తతో సమాధాన సంబంధమును కలిగియుండలేరు. "ప్రాయశ్చిత్తబలి"గా ఉన్న యేసు రక్తముతో విశ్వాసమూలమున నీతిమంతునిగా తీర్చబడుట అనే సిద్ధాంతమును పౌలు ఈ భాగములో తెలియజేస్తున్నాడు (3:25). అదే సమయంలో పౌలు ఈ పాఠ్యాంశములో సంతోష కరమైన సంఘ కుటుంబమును పోషించుటకు అతడు పనిచేస్తున్నాడు - యూదా మరియు అన్య కుటుంబములలో నుండి వచ్చిన పరిశుద్ధులతో కూడిన సంఘమది. వారి సరియైన దృక్పథంలో ఉంచు కొనదగిన రెండు విషయములున్నాయి: అవి ఏమిటంటే సున్నతి మరియు మోషే ధర్మశాస్త్రము.

**సి. రోమా 5:12-21.**

> *ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను - అయినను ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారి మీద కూడ, ఆదాము మొదలుకొని మోషే వరకు మరణమేలెను; ఆదాము రాబోవువానికి గురుతైయుండెను...*
> 
> *రోమా 5:12,14*

ఈ ప్రాముఖ్యమైన సందర్భమునందు పౌలు తన పత్రికలో "ఆదామునందు / క్రీస్తునందు" అను రెండు విబేధకరమైన అంశములను తెలియజేస్తున్నాడు. ఆదాము యేసుక్రీస్తునకు

గురుతైయుండినప్పటికిని, వారిరువురూ శరీరములో వచ్చిరి. వారు మానవాళికి అనుగ్రహించినది పరస్పరం ప్రత్యేకమైనదిగా ఉన్నది. 1 యోహాను 4:2,3; 1 కొరింథీ. 15:22, 45-49 చూడుము.

| "ఆదాము, గురుతైయున్నాడు" | "రాబోవు వానికి" 5:14. |
|---|---|
| **అతిక్రమణ** | **బహుమానము** |
| ఒక్క మనిషి పాప ఫలితము వలన అనేక మంది చనిపోయెను. | దేవుని కృప పొర్లిపారెను . |
| తీర్పు వెంబడించెను. | నీతిమంతులుగా తీర్చబడుట. |
| శిక్షావిధి (ఉగ్రత). | నీతి దానము. |
| మరణం పరిపాలించెను. | కృప పరిపాలించెను. |
| **ప్రతిఫలముగా, ఒకని అతిక్రమ ఫలితం** అనునది మనుష్యులకందరికి శిక్షావిధిగా నుండెను... | పుణ్యకార్యమువలన కృపాదానము మనుష్యులకందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణమాయెను 5:18 |
| అవిధేయత -అనేకమంది పాపులైరి. | విధేయత -అనేకమంది నీతిమంతులైరి. |
| **ధర్మశాస్త్రం కలుపబడినది:** | |
| పాపం పెరిగింది. | కృప అపరిమితముగా విస్తరించెను. 5:20. |
| ప్రస్తుత వాస్తవికత: | |
| **మరణంలో పాపం ఏలును.** | **యేసుక్రీస్తు మూలముగా నిత్యజీవం కలుగుటకై, నీతి ద్వారా కృప ఏలును. 5:21.** |

దయచేసి ఆదాములో ఉన్న నాలుగు సమస్యాత్మక విషయాలను గుర్తించండి. "లోకరాజ్యము"లో పరిపక్వత కలిగిన ప్రజల కొరకైన మానసిక/ఆత్మీయ వాతావరణ ములను అవి స్వాధీనపరచుకొను సమస్యలైయున్నవి. యోహాను 18:36; అపొ. కార్య. 26:18. ఆ సమస్యలు: పాపం - మరణం - దేవుని శిక్షావిధి (ఉగ్రత) -ధర్మశాస్త్రము (లౌకికపరమైన చట్టమునకు సంబంధించిన చట్టం మోషే ధర్మశాస్త్రము వంటిది).

రోమా 3:21-5:11లో పౌలు **దేవుని ఉగ్రత** అనే సమస్యకు పరిష్కారాన్ని చూచించాడు. అతడు విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడుట అనే సిద్ధాంతం క్రైస్తవులకు దేవునితో సమాధానాన్ని ఎలా ఇస్తుందో చూపాడు. క్రీస్తు రాకముందు దేవుడు తన ప్రజలకు ఇదే విధమైన సిద్ధాంతమును కృపగా అనుగ్రహించెను (హెబ్రీ. 11:4,7,8). అర్పణ యొక్క శ్రేష్టతలో అభివృద్ధి అనేది ఉన్నది (హెబ్రీ. 10:1-3).

**డి. రోమా 6:1-23.**

"ఆదాములో" పరిపక్వత చెందిన ప్రజలందరూ పాపులుగా ఎందుకు మారు చున్నారు? జవాబు ఏమిటంటే: ఎప్పుడైతే ఆదాము హవ్వలు దేవునితో ఉన్న నిబంధనను అతిక్రమించితిరో అప్పుడు మనం మంచి చెడుల తెలివిని పొందు కున్నాము. ఆది. 3:22; రోమా 2:14,15; 16:19; హెబ్రీ. 5:14; 1 పేతురు 3:11 చూడండి. మన మీద యజమానిగా ఉన్న పాపము నుండి స్త్రీ పురుషులందరూ ఎలా విడుదల పొందగలరో పౌలు ఈ భాగంలో చూపిస్తున్నాడు. క్రొత్త జన్మయైన-బాప్తిస్మపు చివరి మెట్టులో ఇది జరుగుతుంది (6:4). దయచేసి యోహాను 1:12,13; 8:34-36; 2 పేతురు 2:19 చూడండి.

**ఇ. రోమా 7:1-8:4.**

ఒక రాజ్యపు ధర్మశాస్త్రము గాని మోషే ధర్మశాస్త్రము గాని బిడ్డలను పెంచుటకు అనుకూలమైనది (conducive) కాదు. సంఘములో ఉన్న తన బిడ్డలను పెంచడానికి దేవుడు ఉపయోగించు ధర్మశాస్త్రము ఈ విభాగమునకు చెందినది కాదు (8:28-30). అయిననూ, తన జ్యేష్ఠపుత్రుడైన ఇశ్రాయేలును మోషే ధర్మశాస్త్రము క్రింద ఉంచుట అవసరమని దేవుడు కనుగొన్నాడు, ఎందుకంటే వారు జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమమును అతిక్రమించిరి. నిర్గమ. 4:22; గలతీ. 3:19; రోమా 8:2 చూడండి. ఈ ధర్మశాస్త్రము నుండి వారిని విడిపించుటకు ఆయన యేసును పంపించే వరకు వారిని గృహ నిర్వాహకుని క్రింద ఉంచెను (గలతీ. 4:1-5).

ఈ లేఖన భాగములో మోషే ధర్మశాస్త్రము నుండి విడిపించబడుట ఎట్లో పౌలు యూదులకు తెలియచేస్తున్నాడు. క్రైస్తవులు మోషే ధర్మశాస్త్రము మరియు ఈ వర్గానికి చెందిన ధర్మశాస్త్రమంతటి విషయములో స్వతంత్రులైయున్నారు. గలతీ. 5:1,13; 1 పేతురు 2:16; 1 కొరింథీ. 6:12; 10:23; రోమా 13:1 చూడండి. ఈ రకమైన ధర్మశాస్త్రము ధర్మవిరోధుల కొరకు ఉన్నది (1 తిమోతి 1:9). క్రైస్తవులు పాపము నుండి విడిపించబడిన సమయంలోనే ధర్మశాస్త్రము నుండి విడుదలను పొందుకొను చున్నారు (7:1-4). క్రైస్తవులు జీవ నియమమును కలిగియున్నారు (8:1,2). ఇట్టిది ప్రకృతి నియమము యొక్క విభాగమునకు చెందినది. "ధర్మశాస్త్రము లేనపుడు పాపము ఆరోపింపబడదు" (5:13).

**ఎఫ్. రోమా 8:5-39.**

మరణమునకు తరువాత వచ్చునది జీవము. ఇది మన ఆత్మకును మరియు శరీరమునకును అన్వయించబడుతుంది. "ఆదామునందు అందరు ఏలాగు మృతి పొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు" (1 కొరింథీ. 15:22). ఒక క్రైస్తవుని జీవితంలో పరిశుద్ధాత్మ యొక్క సన్నిధి మరణము యొక్క ఈ రెండు సంగతులకు సమాధానమైయున్నది. మానవాళిని

సృజించుట కొరకైన దేవుని ఉద్దేశం కొరకు పరిశుద్ధాత్ముడు ఎలా పని చేస్తున్నాడో పౌలు తన గొప్ప పత్రికలో మొదటి భాగమున (1-8 అధ్యా॥) చూపిస్తూ సంక్షిప్తపరుస్తున్నాడు. "దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరిచూచుచు కనిపెట్టుచున్నది." (8:19,29). పాపముతో ఒక క్రైస్తవునికి ఉన్న సమస్యను "ఆదామునందు" ఉన్న మనిషి జీవితం లోనికి పరిశుద్ధాత్ముడు ప్రవేశించుటకు ముందు దేవుని ఉగ్రత మరియు ధర్మశాస్త్రము ఎలా పరిష్కరిస్తాయో దయచేసి గమనించండి. ఒక క్రైస్తవుడు జీవమును కలిగి యుండుటకై పరిశుద్ధాత్మతో ఆరోగ్యకరమైన సంబంధమును తప్పక కలిగియుండ వలెను. "ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాధానమునై యున్నది". 6వ వచనము. క్రైస్తవులు "ఆదామునందు" మరియు "క్రీస్తునందు" ఉన్నారు.

**3. రోమా 9:1-11:36. "అందరియెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతాస్థితిలో మూసివేసి బంధించియున్నాడు."**

పౌలు ఈ భాగములో ఇంకను యూదులు/అన్యులు అనే సంఘ సహవాసపు పరిస్థితులను అభివృద్ధి చేయుటకు పనిచేయుచున్నాడు. అతడు అన్యజనులైన సభ్యుల కొరకు కొన్ని ప్రత్యేకమైన పదములను కలిగియుండెను (11:13):

- నీ యొక్క యూదా సహోదర మరియు సహోదరీలకు వ్యతిరేకంగా అతిశయింప వద్దు (11:18).
- దేవుడు నీ యెడల అనుగ్రహమును చూపుచున్నట్లుగా నీవును వారియెడల అనుగ్రహప్రాప్తుడవైయుండుము (11:22).
- బుద్ధిమంతులమని అనుకొనవద్దు (11:25). బుద్ధిమంతులమనుకొనే విధానం అన్యులు ఎక్కువగా ఉన్న కొరింథీ సంఘములో అతిశయమునకు నడిపించెను (1 కొరింథీ. 1:31; 3:21; 4:7,20).

అయిననూ, సహవాస విషయమును పరిష్కరించుటకు ఈ మూడు అధ్యా యాలలో ఒక విభిన్నమైన సామీప్యమును అతడు తీసుకొనెను. మొదటి ఎనిమిది అధ్యాయాలలో ఉన్న సామీప్యం ఏమిటంటే "అందరును పాపము చేసియున్నారు". ఆ తరువాత "నీతిమంతుడు విశ్వాసము చేత బ్రతుకును" అనేది ఎట్లో అతడు బయల్పరచెను. "ప్రాయశ్చిత్త అర్పణను" ఆధారము చేసికొని దాని యొక్క సిద్ధాంతములను బయల్పరచెను (3:25). "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను" అనేది ఎట్లో పౌలు తెలియజేసెను (4:25). ఈ భాగములో దేవునిలో మరియు మానవునిలో ఉన్న మహాగొప్ప వ్యత్యాసమును అతని సామీప్యము విశదీకరిస్తుంది. మనము కుండ మరియు దేవుడు కుమ్మరివాడు; కాబట్టి, దేవుడు కోరుకుంటాడు (9:20, 21). దేవుని ఏర్పాటును బట్టి ఆయనకు సంబంధించిన ప్రజలు ఆయన ప్రజలైయున్నారు. కాబట్టి, క్రైస్తవులు ఏర్పరచబడినవారు (11:7).

**ఎ. రోమా 9:1-29.**

ఈ భాగములో అతని అంశము "అయితే దేవునిమాట తప్పిపోయినట్లుకాదు" అనే దానితో ప్రారంభించబడుతుంది, (9:6). దేవుని యొక్క నిజమైన ఇశ్రాయేలును గుర్తించుటయే అతని లక్ష్యమైయున్నది. అంత్య దినములలో ఉన్న దేవుని ప్రజలను గుర్తించుటకు పౌలు ఒక చెట్టు పోలికను వాడెను. మనము కొమ్మలను గుర్తించ గలగడానికి ముందు వేరును కనుగొనవలసిన అవసరత ఉన్నది (11:17-21). ఇదెప్పుడైతే పూర్తి చేయబడుతుందో దేవుని మాట ఎన్నడూ తన ప్రజలకొరకు తప్పిపోలేదని సంఘము గ్రహించగలుగుతుంది. దేవుని ప్రజలు ఎల్లప్పుడునూ "వాగ్దాన సంబంధమైన పిల్లలు"గా ఉంటున్నారు, (9:8). ఇస్సాకు వాగ్దాన సంబంధమైన బిడ్డగా నుండెను (9:9). యాకోబు (ఇశ్రాయేలు) వాగ్దాన సంబంధమైన బిడ్డగా నుండెను, (9:13). అలాగే ఇశ్రాయేలు ప్రజలు వాగ్దాన సంబంధమైన పిల్లలుగా ఉండిరి, (9:1-5). వాగ్దానములు చేసి వాటిని నెరవేర్చు దేవుడు తన ప్రజల జీవమునకు మూలాధారము.

దేవుని ప్రజలైన వారు "వాగ్దాన సంబంధమైన పిల్లలని" సంఘములో ఉన్న యూదా ప్రజలు నమ్మారు. పౌలు రోమా క్రైస్తవుల మనస్సులకు (మరియు తన పత్రికను చదువు ఇతరులకందరికి) అన్యజనుల నుండి వచ్చిన సంఘ సభ్యులు కూడా "వాగ్దానసంబంధమైన పిల్లలే" అని చెప్పెను. దయచేసి 9:24-26 చదవండి. అబ్రాహాముకివ్వబడిన దేవుని వాగ్దానముల యందు విశ్వాసము చేత నడచు ప్రజలందరు "జీవముగల దేవుని కుమారులు" అని దేవుడు వాగ్దానము చేసెను (9:26). దేవుని మాట తప్పిపోలేదు. యేసు మరియు పరిశుద్ధాత్ముడు ప్రతి క్రైస్తవుని గుర్తింపును "దేవుని కుమారుల గుర్తింపు"గా చేసెను (8:16-21, 28-30).

**బి. రోమా 9:30-10:21.**

*విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు. రోమా 10:4*

వారి ధర్మశాస్త్ర క్రియల మూలమున దేవుని నీతియను బహుమానమును పొందు కొనుటకు వెదకిన యూదులకు యేసు ఆటంకపరచు రాయిగా మారెను. కొంతమంది యూదులు, అనేకమంది అన్యజనులు సహితం, మూలరాయిని బట్టి తొట్రిల్లలేదు, కాని దేవుని నీతి బహుమానాన్ని పొందుకున్నారు. ప్రశ్న: ఒక వేళ క్రైస్తవులు దేవుని నీతిని పొందుకుంటే అది ఎక్కడ ఉంటుంది? అది ఏమి చేస్తుంది మరియు దాని యొక్క లాభము ఏమైయున్నది? ఈ ప్రశ్నలకు జవాబు చెప్పడానికి మనం విశ్వాసము చేత నీతియను బహుమానమును దాని మూలమునకు తీసుకురావలసిన అవసరత ఉంది. అది దేవుని వాక్యము నుండి వచ్చెను (10:8). యేసు

ప్రభువనియు మరియు దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెననియు ఆయన వాక్యము మనకు చెప్పుచున్నది. మన దేవుని వాక్య అభ్యాసం చేత ఈ మాటను మన మనస్సులలోనికి మరియు విశ్వాసము చేత మన హృదయములలోనికి తీసుకుందాం. దేవుని వాక్యము మన హృదయములలో ఉన్నది. దేవుని వాక్యము నందలి మన విశ్వాసమునకు తగిన మన విధేయత మన ప్రవర్తన ద్వారా మాట్లాడును (10:8-10).

విశ్వాసము అనునది హృదయమునకు సంబంధించినది. దీని యొక్క ఉద్రేకములు మన "స్వభావము"గా వ్యక్తపరచబడతాయి. మన స్వభావము మన శరీరమును నీతి సాధనముగా ఉపయోగిస్తుంది (6:13). విశ్వాసమూలమైన దేవుని నీతి, క్రైస్తవులలోనే మాట్లాడుతుంది మరియు పనిచేస్తుంది (10:9). మన విశ్వాసమునకు మనం విధేయులమగునప్పుడు అది మన ప్రవర్తనలో దానికదే వ్యక్తమవుతుంది. (రోమా 1:5; యాకోబు 2:12-14). దేవుని వాక్యంలో ఉన్న మన విశ్వాసం రక్షించుటకు యేసు యొక్క శక్తియైయున్నది (10:13). మన స్వంత నిష్ఫలమైన ఆలోచనల నుండి మరియు అంధకార హృదయముల నుండి అది మనలను రక్షిస్తుంది (రోమా 1:21; ఎఫెసీ. 4:17-19).

దేవుని వాక్యం విఫలమయ్యిందా లేదా దేవుని వాక్యమునకు విధేయత చూపుటలో ఇశ్రాయేలు విఫలమయ్యిందా? పౌలు ఈ ప్రశ్నను దేవుని వాక్యము మరియు భౌతిక ఇశ్రాయేలు యొక్క రక్షణను గురించి లేవనెత్తెను. 10:16-21లో సంఘము జవాబు తెలుసుకొనుటకు పౌలు సహకరించెను.

**సి. రోమా 11:1-36. దేవుడు తన ప్రజలను తృణీకరించెనా?**

ఎవరైనా ఈ ప్రశ్న అడగవచ్చునని పౌలు నిస్సందేహంగా ముందుగానే ఊహించాడు. అతడు, తనకుతానే జవాబుగానుండెను. దేవుడు తన ప్రజలను తృణీకరింప లేదు, వారిని ఆయన ముందుగా ఎరిగెను. కృపచేత ఎన్నుకొనబడి రక్షించబడిన ఇశ్రాయేలు శేషము మిగిలియున్నది (11:5). పౌలు ఈ పత్రికను వ్రాసిన సమయమున కొంతమంది యూదులు రోమాలో నున్న క్రీస్తు సంఘ సభ్యులుగా ఉండిరి. వారి పేర్లు, ప్రిస్కిల్ల మరియు అకుల (16:3).

పౌలు "ఇసుకలో ఒక సామెత గీతను" గీశాడు. యెషయా 28:17 చూడండి. ఒక ప్రక్కన "ఏర్పరచబడుట" గానున్నది. వారు విశ్వాసము ద్వారా కృపచేత రక్షించబడిన ఇశ్రాయేలీయులు (ఎఫెసీ. 2:8). వారు సంఘ సభ్యులు మరియు పౌలు వారిలో ఒకడు. ఏర్పరచుకొనుటలో దేవుని ఉద్దేశం ఏమిటంటే "పొంద గోరువాని వలననైనను, ప్రయాసపడువాని వలననైనను కాదు గాని, కరుణించు దేవునివలననే అగును." (9:16). పౌలు గీసిన గీతకు మరొక రీతిగా చెప్పాలంటే ఇశ్రాయేలీయులు క్రియలచేత నీతియగు ధర్మశాస్త్రమును పొందుకున్నారు (9:32). ఫలితమేమిటంటే వారు "కఠిన పరచబడ్డారు." ఒక మానవుని హృదయమును గూర్చి వివరిస్తున్నప్పుడు ఇది ఒక చెడుపదముగా ఉన్నది. ఈ పత్రిక వ్రాయబడుతూ ఉన్న సమయంలో మొదటి అర్థశతాబ్దమునందు యూదులలో అనేక మంది యేసును గురించి అభ్యంతరపడిరి. చూడండి, లూకా 20:17; అపొ. కార్య. 4:11. పేతురు తన పత్రికలో ఈ వాక్యములను పేర్కొనుటను బట్టి ఈ గీతను గీసెను. యెషయా 8:12 మరియు 28:16 చూడండి. 1 పేతురు 2:4-10.

ఇంకొక ప్రశ్న ఏమిటంటే: "వారు లేవలేనంతగా పడిపోవునట్లు తొట్రిల్లిరా?" పౌలు దీనిని సంఘము కొరకు తెలియచేస్తున్నాడు. 11:11-24. మనం జాగ్రత్తగా పౌలుతో పాటు ఈ లేఖన భాగముల ద్వారా పనిచేయాలి, అప్పుడే 11:26లో "ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు" అను మాటను అర్థం చేసుకొనగలం. చాలామంది ప్రజలు దీనిని వ్యక్తిగతంగా తెలిసికొన్నవారుగా లేరు. కనుక ఇది ప్రత్యేకముగా చివరి శతాబ్దములో సంఘము మరియు ప్రజల కొరకు పెద్ద సమస్యగా ఉండెను. ఈ లేఖన భాగము ద్వారా పౌలుతో పాటు మనం పనిచేయుటకు యేసు పరిచర్యను మనస్సులో కలిగియుండాలి: ఆయన పరిచర్య ఏమిటంటే లోకాన్ని దేవునితో సమాధాన పరచడమై యున్నది. చూడండి రోమా 5:10;11:15 మరియు 2 కొరింథీ. 5:16-21. అందరి యెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతాస్థితిలో మూసివేసి బంధించియున్నాడు (11:32; 16:26).

పౌలు యొక్క "పిసికిన పిండి మరియు వేరు" అనే సాదృశ్యంలో, యేసు వేరు (సంఘమునకు శిరస్సు) మరియు ఏర్పరచబడినవారు కొమ్మలు (సంఘ సభ్యులు). చూడండి రోమా 12:5; యోహాను 15:1-8. దేవుని వాగ్దానములయందును మరియు నీతియందును కలిగిన విశ్వాసమునకు విధేయులైన ప్రజలే ఏర్పరచబడినవారు (9:8,11,30; 11:7).

పైన చెప్పబడినదంతయు మన మనస్సులలో ఉంచుకుంటే **ఇశ్రాయేలు వారంతా** ఎలా రక్షించబడుదురో అనేది మనం సరిగా అర్థం చేసుకొనవచ్చు. అయిననూ "అపనమ్మకం" (అవిశ్వాసం) మరియు "విశ్వాసములో నిలిచియుండుట" అనే పదాలను మనం వాటి సాధారణ అన్వయింపులో తప్పక వాడవలెను. **అపనమ్మకం**లో వారు కొనసాగనివారైతే భౌతిక ఇశ్రాయేలుగా ఉన్న వారంతా రక్షించబడుదురు. చూడండి రోమా 11:23. అన్యులైన క్రైస్తవులు ఒకవేళ విశ్వాసం నుండి తొట్రిల్లిన ట్లయితే, వారు కృప నుండి పతనమవుతారు.

మనం దేవుని ప్రజల యొక్క నిజమైన గుర్తింపుతో మన ఆలోచనా విధానాన్ని ప్రారంభించ వలసిన అవసరత ఉన్నది (9:8). మనమందరం వాగ్దాన సంబంధులైన పిల్లలము; అయిననూ, మనం తప్పనిసరిగా వాగ్దానమందు విశ్వాసమును కలిగి యుండాలి. "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" (రోమా 1:17). యూదా జనుల నుండి వచ్చిన వారమైనా లేక అన్యుల నుండి వచ్చినవారమైనా, దేవుని వాగ్దానములయందు విశ్వాసం కలిగిన మనం ఎన్నుకొనబడినవారము. క్రీస్తునందు దేవుని సంఘ సభ్యులు ఇప్పుడు దేవుని యొక్క ఇశ్రాయేలుగానున్నారు (గలతీ. 6:16; 1 థెస్స. 2:14).

*ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక దేవునియొక్క ఆత్మవలన ఆరాధించుచు, క్రీస్తు యేసునందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము. ఫిలిప్పీ. 3:3.*

మారుమనస్సు పొందిన క్రైస్తవులందరూ దేవుని పిల్లలును మరియు అబ్రాహాము పిల్లలునైయున్నారు. వాగ్దానమును బట్టి మనము వారసులమైయున్నాము. గలతీ. 3:26-29 చూడండి.

**4. రోమా 12:1-15:22. మీ యుక్తమైన సేవ.**

**ఎ. ఉపోద్ఘాతము.**

మనం ధైర్యవంతమైన జీవితాలు జీవించుటకై మరియు క్రీస్తునందున్న దేవుని ప్రేమ నుండి మనలను ఏదియు వేరుపరచదని గొప్ప ప్రోత్సాహము నిచ్చుచూ ఒకటవ అధ్యాయమునుండి ఎనిమిదవ అధ్యాయము వరకు పౌలు తన పత్రిక యొక్క మొదటి భాగమును ముగించెను (8:31-39). మనమింకను పాపులమైయుండగానే దేవుడు మనలను ఎంతగా ప్రేమించెనో అతడు చూపించాడు గనుక అతడు అలా చెప్పగలడు (5:8). మనము పాపులమైయుండగా దేవుడు మరియు క్రీస్తు ఒకవేళ మనలను ప్రేమించినట్లయితే - ఇప్పుడు ఎంత ఎక్కువగా మనం యేసురక్తము చేత నీతిమంతులముగా తీర్చబడుచున్నామను కారణం మీద అతని ప్రోత్సాహం ఆధారపడి యున్నది (5:9); ఇప్పుడు మనం దేవునితో సమాధానం కలిగియున్నాము (5:1); ఇప్పుడు దేవుని పరిశుద్ధాత్మ మన పవిత్రతలో మనతో పాటు పనిచేస్తున్నాడు (8:13).

విశ్వాస ప్రజలతో దేవుడు పనిచేసిన విధానములో ఆయన జ్ఞానము, తెలివి మరియు పరిశోధింపజాలని ఆయన తీర్పులను బట్టి దేవుడ్ని స్తుతించుచూ పౌలు తన పత్రిక యొక్క రెండవ భాగమును (9-11 అధ్యాయము) ముగించెను (11:33). సంఘము ఒక ప్రాముఖ్యమైన సంగతిని గూర్చి స్పష్టమైనదిగా ఉండవలెనని పౌలు కోరెను అది ఏమిటంటే దేవుని మాట తప్పిపోలేదు అనే విషయము. వాస్తవముగా, ఇశ్రాయేలు ఒక ప్రజవలె, దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోయిరి - అదే విధంగా భూమి మీదనున్న ప్రతి ఒక్కరు దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోయిరి (3:23). కృప ద్వారా రక్షించబడిన శేషమున్నది గనుక దేవుని మాట తప్పిపోలేదు (11:5).

దేవుని మాట తప్పిపోయిందనే తలంపు ఎన్నడూ ఒక క్రైస్తవుని మనస్సులోనికి రాకూడదు. ఆయన, సహజమూలములను తిరిగి మరలా ఒకే విధంగా పనిచేయునట్లు చేస్తున్న అదే దేవుడైయున్నాడు. ఆయన మన ఆహారమును సిద్ధపరచు అదే దేవుడై యున్నాడు (అపొ. కార్య. 14:15-17; మత్తయి 6:31-33). దేవుని మాట తప్పిపోలేదని మరియు తప్పిపోదని సృష్టి దానికంతట అదే విను వారికి బిగ్గరగా చెప్తుంది (1:20; యోహాను 1:1-3; హెబ్రీ.1:3). భౌతిక సృష్టి విషయములో దేవుని మాట తప్పిపోలేదని క్రైస్తవులు నమ్ముదురు. మరి ఎక్కువ ప్రాముఖ్యముగా, మన నిత్య ఆత్మీయ జీవితము కొరకైన ఆయన వాగ్దానములను బట్టి ఆయన వాక్యములో మన విశ్వాసమునకు మనము బానిసలమైయున్నాము.

**బి. రోమా 12:1-21. "ఇట్టి సేవ మీకు యుక్తమైనది".**

పౌలు సాధారణమైన "కాబట్టి" అనే దానితో ఈ భాగమును ప్రారంభించు చున్నాడు. **కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను (12:1).** ఈ పత్రికలో ఇప్పటి వరకు మనం వినియుండిన దానిని బట్టి ఈ విషయమును చేయుటకు ఇష్టం లేకుండా ఉంటే దీనిలో ఎవరైనా ఎలా విశ్వాసం కలిగియుంటారు? నశించిన దానిని వెదకి రక్షించుట అనే ఆయన పని నిమిత్తము ఆయన సంఘం ఆయన శరీరమువలె పనిచేయవలెనని యేసు యొక్క విన్నపమై యున్నది. సంఘము ప్రేమయందు తనను తాను ఆరోగ్యకరంగా ఉంచుకొని అదే సమయంలో ప్రేమించుట ఎట్లో లోకమునకు చూపించే విషయాలను అతడు మనకు తెలియజేస్తాడు.

పౌలు విశ్వాసమూలముగా జీవించిన క్రీస్తు దాసుడు (1:1). అతడు తన చేరికను ఈ నాలుగు అధ్యాయాలలో ప్రయోగాత్మకమైన రీతి నుండి "క్రీస్తు నందు" ప్రేమించే యూదుడు/అన్యుడు సహవాసమును వృద్ధి చేసెను. అతడు ఈ విషయమును వ్యక్తిగత అభివృద్ధియను కోణము నుండి చెప్పడం ప్రారంభిస్తాడు. అతడు తెలియజేసిన సిద్ధాంతాలలో పరిష్కారం లేదని పౌలు ఎరిగియుండెను. ఈ పత్రికలో ఇప్పటి వరకు అతడు తెలియజేసిన సిద్ధాంతములలో వారి వ్యక్తిగత విశ్వాసమునకు వ్యక్తిగత సంఘ సభ్యుల యొక్క విధేయతలోనే పరిష్కారమున్నది.

మనస్సులో ఉంచుకొనుటకు కొంత వేదాంతము:

- **దేవుని చిత్తం మరియు దేవుని రాజ్యం అనునవి అన్యోన్యమైన వాస్తవములై యున్నవి (మత్తయి 6:10).**
- **దేవుని చిత్తం ఉత్తమమును, అనుకూలమును మరియు సంపూర్ణమునైయున్నది (రోమా 12:2).**
- **దేవుని రాజ్యము నీతియు, సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది (రోమా 14:17).**
- **దేవుని రాజ్యము క్రైస్తవుల లోపలి విషయమైయున్నది. (లూకా 17:20,21).**

దేవుని వాత్సల్యమును బట్టి క్రైస్తవులు దేవునితో సమాధానమును ఆనందిస్తూ పవిత్రత అనే త్రోవలో పరిశుద్ధాత్మతో చేరి పయనమవుతున్నారు. రోమా 5:1-6; 12:8-14 చూడండి. మనము మారు మనస్సు పొందక మునుపు పాపమునకు బానిసలమై యుంటిమి, కాని ఏ ఉపదేశక్రమమునకు

మనము అప్పగింపబడితిమో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారమైతిమి (రోమా 6:17). క్రొతజన్మ యొక్క చివరి ప్రక్రియ కొరకు రోమా 6:1-11ను చూడండి. మన యొక్క పవిత్రత త్రోవపై గుర్తులైయున్న అంశాలు క్రింద పేర్కొనబడినవి:

- **నూతన జీవము. రోమా 6:4.**
- **క్రీస్తునందు పాపములో మృతమై దేవునితో సజీవము. రోమా 6:11.**
- **మనస్సుమారి నూతనమగుట. రోమా 12:2; ఎఫెసీ. 4:23.**
- **తేజస్సంబంధమైన యుద్ధోపకరణములతో నవీన స్వభావము. ఎఫెసీ. 4:23,24; రోమా 13:12-14.**
- **మనము దేవుని చిత్తమును పరీక్షించి తెలిసికొనుట-ఆయన చిత్తము ఉత్తమమును, అనుకూలమును మరియు సంపూర్ణమునైయున్నది. రోమా 12:1.**
- **మన శరీరములను "సజీవముగా" సమర్పించుట అనేది మన ఆత్మీయ ఎదుగుదలను మనమెలా ప్రారంభించితిమో అను దానిని చూపిస్తుంది (12:3).**
- **నీతికి సాధనములుగా మన శరీరములను సమర్పించుట. రోమా 6:13,19; 12:1.**
- **మనము మన విశ్వాసమునకు విధేయులము. రోమా 1:5. ఇట్టి సేవ మనకు యుక్తమైనది లేదా ఇది ఆరాధన యొక్క మన ఆత్మీయ కార్యము (12:1).**

దేవుని రాజ్యము అన్నిటి వెనుక నిజమైన వాస్తవము. దేవుడు సంపూర్ణుడు (నిర్గమ. 3:14; యాకోబు 1:17). ఆయన రాజ్యము నీతియు, సమాధానమును మరియు ఆనందమునైయున్నది. ఆయన రాజ్యము మనలోనే ఉండాలనేది దేవుని చిత్తము. ఇది ఒక క్రొత్త జీవితం మరియు క్రొత్తగా ఆలోచించటం - ఒక క్రొత్త నిశ్చితాభిప్రాయము, క్రైస్తవుల కొరకు జీవమును పొందుకొనుటకు క్రొత్త మార్గము. నీతి-న్యాయం అనే మన శరీరము యొక్క కార్యములు యేసును మన ప్రభువువలె కలిగియుండి ఆయనచేత నియంత్రించ బడతాయి. మనం దేవుని నీతిని బట్టి మంచిని చెడును కొలుస్తున్నాము. విశ్వాస మూలమున నీతిమంతునిగా తీర్చబడుట అనే సిద్ధాంతమును బట్టియే మనం దేవునితో సమాధానము కలిగియున్నాము. మనం మన శ్రమలను సంతోషముగా అంగీకరిస్తాం ఎందుకంటే అవి పరిశుద్ధత అనే త్రోవను మరి ఎక్కువగా ఎక్కుటకు ఉపయోగ పడును. మనము ఈ విశ్వాసపు మార్గంలో ఒంటరిగా నడవము. మనం "ఒకరినొకరి విశ్వాసం" చేత పరస్పరం ప్రోత్సహించబడతాము, (1:12).

సంఘములో ఉన్న మన సహోదరులలో మరియు సహోదరీలలో పైన చెప్పినది జరుగుతుంది, లేదా జరగవలసియున్నది; అయిననూ, మనము గర్వముగా ఉండవద్దని పౌలు హెచ్చరించుచున్నాడు (12:3). ఇది అంతర వ్యక్తిగత సహవాస త్రోవగా ఉన్నది. పవిత్రత యొక్క ఒకే విధమైన పరిమాణంలో మనం అందరం లేము, కాని మనం అంతా అదే విధమైన కార్యక్రమంలో ఉన్నాము. రోమా 14:1-15:2 చూడండి. మన విశ్వాస పరిమాణ ప్రకారం మరియు ఆత్మీయ ఎదుగుదల పరిమాణం ప్రకారం మనం ప్రతి ఒక్కరము క్రీస్తు శరీరములో తగిన చోటు కనుగొని పనిచేస్తాము (12:4-8). మనలో ఎవరూ మనమేమైయున్నామో దాని కంటే ఎక్కువగా తలంచు కోకూడదు, ఎందుకంటే మనమంతా "దేవుని కరుణాపాత్ర ఘటములు"మైయున్నాం. రోమా 9:23 మరియు 12:3 చూడండి.

జీవితంలో (సంఘ జీవితం) ఈ అన్యోన్యాశ్రయమైన అభ్యాసము కోరుతున్నది ఏమిటంటే - దేవునికొరకు, మనకొరకు మరియు ఇతరుల కొరకు నిజమైన ప్రేమను వృద్ధి చేసుకొనుటకు ప్రతి సభ్యుడు అవసరత కలిగియున్నాడు. పవిత్రత యొక్క త్రోవపై "ప్రారంభదశ"లో ఉన్న సభ్యుల కోసం మన ప్రేమ అవసరమనేది ప్రత్యేకముగా నిజమైయున్నది. ప్రేమ యొక్క ఆచరణాత్మక అభ్యాసములను అనేకమైనవాటిని పౌలు మనకు తెలియజేసాడు. ప్రేమ మనలో నామవాచకం కాకమునుపు తప్పకుండా మన కొరకు క్రియగా ఉండాలి. మనం ప్రేమించుటకు కోరుకోగలము లేదా ప్రేమించకుండా ఉండుటకు కోరుకోగలము. ఒక వేళ ప్రేమించకపోవుటను మనం కోరుకుంటే, మనలో ఉన్న నామవాచకం, క్రియగా ఉండదు. ప్రేమగాను ఉండదు. అతని అభ్యాసముల జాబితాను రోమా 12:9-21లో కనుగొంటాము. దేవుని చిత్తం ఉత్తమమును, అనుకూలమును మరియు సంపూర్ణమునైయున్నదని పరీక్షించి తెలిసికొనునట్లు మనం వాటిని తప్పకుండా ప్రయత్నించాలి (12:3).

దేవుడు ప్రేమయైయున్నాడు, కాబట్టి ఆయన పిల్లలు ప్రేమయైయుండాలనేది ఆయన చిత్తమైయున్నది (1 యోహాను 4:7, 8). అదే సమయంలో చెడ్డదానిని అసహ్యించు కొనుటకు మనం ద్వేషాన్ని తప్పనిసరిగా కాపాడుకోవాలి (12:9). మనం ఆదాము నుండి మంచి చెడ్డల తెలివిని పొందుకొనియున్నాము. మానవాళి ఎరిగిన వారుగా మారిరి. **మేలు కీడులను** గూర్చి జాగ్రత్త కలిగియుండుటకును మరియు వివేచించుటకును యేసు మనకు సహాయం చేయును (హెబ్రీ 5:14).

దేవుని రాజ్యములో **బలవంతులు** బలహీనులను ఎలా ప్రేమిస్తారో అనుదాని గూర్చిన గొప్ప వివరణలోనికి తీవ్రంగా శోధించుట చేత క్రీస్తు సంఘములలో నీతి, సమాధానము మరియు ఆనందము కొరకైన తన విన్నపమును పౌలు ముగించు చున్నాడు. చూడండి రోమా 14:1-15:13. మనం దేవుని పనిని నాశనం చేయాలని కోరుకోకూడదు. ఒకవేళ బలహీనులైన సభ్యులను మనం ప్రేమించుటకు విఫలమైతే వారు యూదా ప్రజలు కావచ్చు లేదా అన్యజనులు కావచ్చు, మనం ఖచ్చితంగా యేసు సంఘమును నాశనం చేసినవారమౌతాము.

వాస్తవానికి, మనం తప్పనిసరిగా ఈ విషయము నొద్ద పరికల్పన చేయగలగాలనే ముఖ్య కారణంతో పౌలు ఈ పత్రికను ఈ ప్రాముఖ్యమైన ఉద్దేశం కొరకు వ్రాసి యుండెను. అంటే, యుగములుగా దేవుడు దాచి ఉంచిన మర్మమైయున్న సంఘమును గుర్తు చేయుటకు (15:15). ఈ మర్మము కేవలం యేసు క్రీస్తులో మాత్రమే ప్రత్యక్ష పరచబడగలదు, పనిచేయగలదు. ఈ మర్మము యొక్క ముసుగును తీసివేయుట కొరకైన దేవుని లక్ష్యమును గురించి పౌలు ఒక ప్రత్యక్షతను ఇచ్చియుండెను (ఎఫెసీ. 3:2-6). ఈ పత్రికలో పౌలు ఏమైతే చెప్పాలని ఆశించాడో ఈ పాఠములో మరలా నొక్కి ఒక్కాణించిన సంగతి క్రింద ఉన్నది. అన్యులు:

ఇశ్రాయేలుతో పాటు వారసులైయున్నారు.

ఒక శరీరములోని అవయవాలు.

క్రీస్తు యేసు నందున్న వాగ్దానములో కలిసి పంచుకొనువారు.

రోమా పత్రికలో "యూదులు మరియు అన్యులు" అను ఈ పదములను తరచుగా వాడుటను గమనించండి: చూడండి రోమా : 1:1,14,16; 2:9,10,24,28; 3:1,9,29; 9:24,30; 10:12; 11:11-13,25; 15:9-12,16, 18,27; 16:4.

క్రీస్తు శిష్యులమైన మనం గ్రంథకర్త ఒక ప్రత్యేకమైన సంగతిని గూర్చి చెప్పిన దానిని సరిగా గ్రహించుటకు ముందుగా ఆ పత్రిక ఎందుకు వ్రాయబడియున్నది అని తప్పకుండా తెలుసుకోవాలి. శిష్యులు అంటే నేర్చుకునేవారు మరియు బైబిలును నేర్చుకునేవారు తప్పక వ్యాఖ్యానం చేయవలెను. బైబిలు వ్యాఖ్యానపు ముఖ్య సూత్రములను కొన్నింటిని అనుసరించుటను బట్టి మనం మంచి వ్యాఖ్యానము చేయ గలము.

యేసుక్రీస్తు యొక్క సువార్తలో దేవుని నీతి బయల్పరచబడెనని పౌలు పత్రిక ద్వారా రోమాలో ఉన్న క్రైస్తవులకు గుర్తు చేయబడింది. దేవుడు మరియు మానవుడు మధ్యగల పరిస్థితులన్నిటిలోను న్యాయం కోసం నిజమైన కొలత దేవుని నీతియైయున్నది (3:4). ఇది మనిషికి మనిషికి మధ్య మరియు సంఘములో ఉన్న వారికైనా సంఘము వెలుపల ఉన్న వారికైనా కూడా న్యాయం కోసం కొలతగానున్నది. బయటి వారితో సంబంధమున్నటువంటిది (13:8-10). గ్రామమైనా, పట్టణమైనా, రాష్ట్రమైనా మరియు దేశమైనా ప్రతి స్థలములో దేవుడు పౌర చట్టమును నియమించాడు (13:1-7). అధికారులు దేవుని సేవకులు; "కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు" (13:2).